క్లుప్తంగా

దరఖాస్తుల ఆహ్వానం

ఖానాపురం : మండలంలోని బుధరావుపేట మోడల్(ఆదర్శ)స్కూల్‌లో ఖాళీల భర్తీకి అర్హులైన విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ దామెర రాజేందర్ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 2023–24 విద్యాసంవత్సరానికి, 6వ తరగతిలో ప్రవేశాలు కల్పించడంతో పాటు 7నుంచి 10వ తరగతిలో ఖాళీ సీట్లను సైతం భర్తీ చేయనున్నట్లు తెలిపారు. ఫిబ్రవరి 15వ రకు ఆన్‌లైన్ ద్వారా విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఆయా మండల కేంద్రాల్లో పరీక్షలు నిర్వహిస్తామని, అర్హుల జాబితాను మే 15న వెల్లడించనున్నట్లు తెలిపారు.

క్రీడలతో మానసికోల్లాసం



చెన్నారావుపేట : క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని జెడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలోని జాగృతి హైస్కూల్‌లో టీఆర్‌ఎస్ నాయకుడు కంది కృష్ణచైతన్య సహకారంతో నిర్వహించిన మండల స్థాయి క్రీడలు బుధవారం ముగిశాయి. క్రీడలు నిర్వహించిన వారిని ఆమె అభినందించి గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎస్సై తోట మహేందర్, జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు మహ్మద్ రఫీ, సొసైటీ చైర్మన్ మురహరి రవి, మాజీ జెడ్పీటీసీ రాంరెడ్డి, క్రీడాకారులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ



వర్ధన్నపేట : అఖిల భారతీయ బంజారా కుంభమేళా ఈ నెల 25నుంచి 30 వరకు మహారాష్ట్రలోని గోద్రీతండాలో నిర్వహించనున్నారు. ఈ మేరకు వాల్ పోస్టర్‌ను గిరిజన నాయకులు బుధవారం ఆవిష్కరించారు. ఈ కుంభమేళాకు దేశవ్యాప్తంగా ఉన్న గిరిజనులు హాజరై ఎంతో ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. బంజారాలు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఇందుకోసం ఈ నెల 17న వర్ధన్నపేట సాయిబాబా మందిరంలో మండల సమావేశం నిర్వహించడం జరుగుతుందని గిరిజన నాయకులు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగోతు భిక్షపతి, బానోత్ వెంకట్రాం, సూనావత్ భీమా నాయక్, లచ్చిరాం, అంగోత్ అరుణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.


శబరిమల యాత్ర ప్రారంభం

దుగ్గొండి : మండలంలోని పలు గ్రామాలలోని అయ్యప్ప మాలాధారులు శబరిమల యాత్రకు బయలు దేరారు. మండలంలోని తొగర్రాయి హనుమాన్ దేవాలయంలో జరిగిన ఇరుముడి కార్యక్రమానికి బుధవారం జెడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ హాజరయ్యారు. అనంతరం స్వాముల శబరిమల యాత్రను ఆయన ప్రారంభించారు.

డీపీఓను కలిసిన నాయకులు

వర్ధన్నపేట : జిల్లా పంచాయతీ అధికారిగా బాధ్యతలను చేపట్టిన కల్పనను బుధవారం ఆమె ఛాంబర్‌లో వర్ధన్నపేట ఎంపీపీ అన్నమనేని అప్పారావు, జెడ్పీటీసీ భిక్షపతి, బీఆర్‌ఎస్ నాయకులు తూళ్ల కుమారస్వామి, రామవరం సర్పంచ్ వెంకట్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శాలువాతో సత్కరించి పూలబొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు.

శతాధిక వృద్ధురాలి మృతి



నర్సమ్మ(ఫైల్)

చెన్నారావుపేట : మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన శతాధిక వృద్ధురాలు దొమ్మటి నర్సమ్మ(101) కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతి చెందింది. మృతురాలికి ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

పంటలను కాపాడాలి

నల్లబెల్లి : మండలంలోని నందిగామకు చెందిన ఓ రైస్ మిల్లు దుమ్ముధూళి నుంచి తన పంటలను కాపాడాలని అర్థ సంజీవ మానవ హక్కులు, సామాజిక న్యాయం మేడ్చల్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ కవితకు బుధవారం ఫిర్యాదు చేశాడు. పంటలను పరిశీలించిన ఆమె మాట్లాడుతూ.. బాధిత రైతుకు తగిన న్యాయ సలహా అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

నియామకం

నర్సంపేట రూరల్ : బీజేపీ నర్సంపేట మండల ప్రధాన కార్యదర్శిగా కట్కూరి దామోదర్ రెడ్డిని నియమించినట్లు మండల అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు దూపటి ఆనంద్‌లు బుధవారం తెలిపారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

వర్ధన్నపేట : వర్ధన్నపేటలోని అంబేడ్కర్ సెంటర్ వద్ద పవన్ కళ్యాణ్ యూత్ క్యాలెండర్‌ను బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు తాళ్లపెల్లి అర్జున్ గౌడ్, శ్రీకాంత్, జలగం మహేష్, అనిల్‌కుమార్, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు

సమన్వయంతోనే అభివృద్ధి

● పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధర్మారెడ్డి

సంగెం : అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తు మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమంపై అవగాహన సదస్సులో పాల్గొన్నారు. అనంతరం మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొని మాట్లాడారు. శ్మశాన వాటికలకు విద్యుత్ సరఫరా ఇవ్వాలన్నారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మండలంలో చేపట్టిన మన ఊరు–మన బడి తదితర అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ గవిచర్లలో సబ్‌స్టేషన్ రెండేళ్ల క్రితం మంజూరైన ఇప్పటి వరకు ఎందుకు టెండర్లు పిలవలేదని ఏఈ తిరుపతిరెడ్డిని ప్రశ్నించారు. మండలంలో ఏఈఓ క్లస్టర్లు ఐదుగురు ఉండగా రైతుల సంఖ్య ఎక్కువగా ఉన్నందున మరో క్లస్టర్ ఏర్పాటు చేయాలని మండల సభ ఏకగ్రీవంగా తీర్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ కళావతి, జెడ్పీటీసీ సుదర్శన్ రెడ్డి, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ కొమురయ్య, తహసీల్దార్ రాజేశ్వర్‌రావు, వైద్యాధికారి అశోక్, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

సంగెం మండలంలోని గవిచర్ల, సోమ్లాతండా, తీగరాజుపల్లి, నర్సానగర్ గ్రామాల్లో నూతన గ్రామపంచాయతీ భవనాలకు ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం గాంధీనగర్‌లో పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. సర్పంచ్ ఏకాంబ్రం వెంకటేశ్వర్‌రావు సొంత నిధులతో ఏర్పాటు చేసిన బస్‌స్టాప్, గ్రామ స్వాగతతోరణం, గాంధీవిగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం కాట్రపల్లి, కుంటపల్లి గ్రామాల్లో ఇటీవల మరణించిన వారి కుటుంబాలను పరామర్శించారు.

గుడిసెవాసులకు పట్టాలు ఇవ్వాలి



మాట్లాడుతున్న ప్రజాసంఘాలు, పార్టీల నాయకులు

గీసుకొండ : గ్రేటర్ వరంగల్ నగరం 16వ డివిజన్ కట్టమల్లన్న దేవాలయం సమీపంలోని 95 సర్వే నంబర్‌లోని ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకున్న నిరుపేదలకు ఇళ్ల స్థలాల పట్టాలు ఇవ్వాలని పలు పార్టీల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం గుడిసెలు వెలసిన ప్రాంతంలో సమావేశాన్ని ఏర్పాటు చేసిన సందర్భంగా వారు మాట్లాడారు. ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ ప్రభుత్వ భూములను అమ్ముతూ , పేదలకు గూడు కల్పించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని వారు ఆరోపించారు. గుడిసెలు వెలసిన ప్రాంతాన్ని బొజ్జాతారకం, అంబేడ్కర్ కాలనీలుగా నామకరణం చేసి పట్టాలు ఇచ్చే వరకు విశ్రమించమని వారు పేర్కొన్నారు. రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర కార్యదర్శి జన్ను సాంబయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి సుద్దమల్ల భాస్కర్, ఆర్‌ఎస్‌పీ జిల్లా కార్యదర్శి వల్లపుదాసు కుమార్, ఆర్‌పీఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొండ్రా కుమారస్వామి, మామిండ్ల నారాయణ, నలివెల రవి, రెడ్డిమల్ల వీరస్వామి, ఆర్‌పీఐ జిల్లా నాయకులు ఎండి సాదిక్, రుద్రారపు హేమలత, బొల్లం సంధ్య, బాస్కుల హరినారాయణ తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం





కంచ ప్రభాకర్, అధ్యక్షుడు | నర్సింహస్వామి, ప్రధాన కార్యదర్శి

చెన్నారావుపేట : మండలంలోని పాపయ్యపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గాన్ని బుధవారం మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మండల అధ్యక్షుడు భూక్యా గోపాల్‌నాయక్, జిల్లా కార్యదర్శి మొగిళి వెంకట్‌రెడ్డిలు తెలిపారు. అధ్యక్షుడిగా కంచ ప్రభాకర్, ఉపాధ్యక్షులుగా కన్నం మదార్, బత్తిని యాకాంబ్రం, ప్రధాన కార్యదర్శిగా ఉప్పరి నర్సింహస్వామి, కార్యదర్శిగా బొతు మహేందర్, కోశాధికారిగా ఎండీ ఫయాజ్, పార్టీ యూత్ గ్రామఅధ్యక్షుడిగా అన్నెబోయిన అనిల్, సభ్యులుగా కంచ అశోక్, అబ్బుదాసి యాకయ్య, రాజు, సుదర్శన్, వెంకన్నలను ఎన్నుకున్నారు.

సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం తగదు



చెన్నారావుపేట: క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయ నాయకులు



ఖానాపురంలో.. డీటీఎఫ్ బాధ్యులు

ఖానాపురం : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం తగదని డీటీఎఫ్ మండల కార్యదర్శి మాలోత్ జగన్ అన్నారు. అర్హులైన ఉపాధ్యాయులకు ప్రమోషన్లు కల్పించాలని ఈ సందర్భంగా జగన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు మండలంలోని దబ్బీర్‌పేట ప్రభుత్వ పాఠశాల ఆవరణలో డీటీఎఫ్ ఆధ్వర్యంలో క్యాలెండర్, డైరీలను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల బదిలీలు సైతం సరిగా చేపట్టడం లేదన్నారు. ప్రభుత్వం నుంచి ఉపాధ్యాయులకు రావాల్సిన పెండింగ్ డీఏలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎంలు నందగోపాలస్వామి, రాజశేఖర్, లింగారెడ్డి, లింగమూర్తి, సురేందర్, దేశ్య, వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

చెన్నారావుపేట : తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(టీపీయూఎస్) మండల శాఖ ఆధ్వర్యంలో టేబుల్ క్యాలెండర్‌ను ఎఫ్ఎల్ఎన్ నోడల్ అధికారి ఫ్లోరెన్స్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా పూర్వ అధ్యక్షుడు పిన్నింటి బాలాజీరావు మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల షెడ్యూల్ విడుదల చేయాలని, పండిట్ పీఈటీ, పీఎస్ హెచ్‌ఎం పోస్టులను అప్‌గ్రేడ్ చేసి పదోన్నతులు కల్పించాలని అన్నారు. మన ఊరు-మనబడి పథకం ద్వారా పాఠశాలలకు నిధులు కేటాయించి పనులు పూర్తి చేయించాలన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు శ్రీనివాస్ రమణయ్య, రమణారావు, ఆమంచ రవికుమార్, ఎల్లయ్య, జయశ్రీ, సరస్వతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పర్వతగిరి : మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో టీటీయూ క్యాలెండర్‌ను బుధవారం టీటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూక్యా హరిలాల్, ప్రధానోపాధ్యాయుడు ఎండి.జలీల్, ఎంపీటీసీ బొట్ల మహేంద్ర ఆవిష్కరించారు. ఉపాధ్యాయులు శ్రీధర్, మడత భాస్కర్, బసికె రాజు, మనోహర్, అశోక్‌కుమార్, రాధాకృష్ణకుమారి, శాంతికిరణ్, తదితరులు పాల్గొన్నారు.

చేయూత



సాయం అందజేస్తున్న స్నేహితులు

నెక్కొండ : మండలంలోని అలంకానిపేటకు చెందిన పద్దిరాజు సుధాకర్ మహబూబాబాద్ జిల్లా కేసముద్రం(స్టేషన్)లోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో 1998–99 పదో తరగతి చదివాడు. కాగా సుధాకర్ భార్య అనిత ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో గ్రామంలో జరిగిన కార్యక్రమానికి హాజరైన తోటి పదోతరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం రూ. 50 వేల ఆర్థిక సాయాన్ని అందించారు. కార్యక్రమంలో తరాల విజయ్‌కుమార్, కూన శ్రీను, ఏకాంతచారి, బోయిన రమేష్, శ్రావణ్‌కుమార్, ఎలగలబోయిన నాగరాజు, బెట్టి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం



నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

చెన్నారావుపేట : మండలంలోని లింగగిరి గ్రామంలో హత్యకు గురైన జంగిలి పెద్దరాజు కుటుంబాన్ని పీసీసీ సభ్యులు సాంబిరెడ్డి రంజిత్‌రెడ్డి, పెండెం రామానంద్‌లు బుధవారం పరామర్శించారు. అనంతరం రూ. 10 వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు భూక్యా గోపాల్‌నాయక్, బక్కి అశోక్, పార్టీ గ్రామ అధ్యక్షుడు చిందం కుమార్, జిల్లా కార్యదర్శి మొగిళి వెంకట్‌రెడ్డి, మంద యాకయ్యగౌడ్, సన్నెబోయిన రమేష్, మంచాల సదయ్య ఉన్నారు.

కల్లెడలో సంక్రాంతి ముగ్గుల పోటీలు

పర్వతగిరి : మండలంలోని కల్లెడలో గల ఎల్లమ్మ దేవాలయ ప్రాంగణంలో ఈనెల 16వ తేదీన సహృదయ సేవా సమితి ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు బాధ్యులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీల్లో వరంగల్, మహబూబాబాద్ జిల్లాలోని కేసముద్రం, నెల్లికుదురు, తొర్రూరు మండలాల వారు మాత్రమే పాల్గొనాలని కోరారు. ముగ్గులు వేయడానికి కేటాయించిన 125చదరపు మీటర్ల స్థలంలో ముగ్గు వేయాలని, కోవిడ్ నిబంధనలు, సమయ పాలన తప్పనిసరిగా పాటించాలన్నారు. ముగ్గులు వేయడానికి ఎవరి రంగులు వారే తీసుకురి రావాలని, 120నిమిషాలలో ముగ్గును పూర్తి చేయాలన్నారు. తుది నిర్ణయం న్యాయ నిర్ణేతలదే అని తెలిపారు. మొదటి బహుమతి రూ.15,116, రెండో బహుమతి రూ.8,116, మూడో బహుమతి రూ.4,116, నాలుగో బహుమతి రూ.2,116, ఐదో బహుమతి రూ.1,116బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. ఈనెల 15వ తేదీ సాయంత్రం 8గంటల వరకు ఎంట్రీ ఫీజు రూ.100 చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. వివరాలకు 93922 93712, 94947 91060, 85019 51055, 90591 04981నంబర్లలో సంప్రదించాలన్నారు.

నేటినుంచి జోనల్‌స్థాయి క్రీడలు

దుగ్గొండి : మండలంలోని నాచినపల్లిలో వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈనెల 12, 13, 14 తేదీలలో దుగ్గొండి, నల్లబెల్లి, నర్సంపేట మండలాల స్థాయి క్రీడోత్సవాలు నిర్వహించనున్నట్లు నిర్వహణ కమిటీ బాధ్యుడు పుచ్చకాయల నర్సింహారెడ్డి బుధవారం తెలిపారు. విజేతలకు తగిన బహుమతులు అందజేస్తామని తెలిపారు.

చర్య తీసుకోవాలి

పర్వతగిరి : దళితుల భూములు ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు పోడేటి దయాకర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మండలంలోని అన్నారంలో భూ నిర్వాసితులు బుధవారం దళిత కుల సంఘాల ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. భూ ఆక్రమణదారునిపై చట్టపరమైన చర్యలు తీసుకుని దళితలకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భూ సంరక్షణ కమిటీ సభ్యులు నకిరికంటి రామచంద్రు, ఒగ్గు దర్గయ్య, ఆబర్ల రాజు, పసునూరి మహేందర్, కొండేటి మహేందర్, చెదల ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన చూపునకు ‘కంటి వెలుగు’

ఖానాపురం : కంటి చూపు సమస్యతో బాధపడుతున్న వారికి ప్రభుత్వం తీపి కబురు చెప్పింది.. కంటి సమస్యలను పరిష్కరించుకోకుండా అనేక రోజుల తరబడి ఇబ్బందులు పడుతున్న వారి కోసం ‘తెలంగాణ కంటి వెలుగు’ ద్వారా వైద్య పరీక్షలు అందించడానికి శ్రీకారం చుట్టింది. మెరుగైన కంటి వైద్యం అందించాలనే ఉద్దేశంతో గ్రామాలకు వెళ్లి ప్రజలకు వైద్య పరీక్షలు చేయించి ఉచితంగా అద్దాల పంపిణీకి చర్యలు చేపడుతుంది.

ఖానాపురం మండల వ్యాప్తంగా ఇరవై గ్రామ పంచాయతీలు ఉన్నాయి. వీటి పరిధిలో ఉన్న 36,048 మంది జనాభా కోసం కంటి వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడానికి అధికారులు సమయాత్తం అవుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగు ద్వారా గ్రామ గ్రామాల్లో వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందుల పంపిణీతో పాటు కళ్లద్దాలను సైతం అందించడానికి అధికార యంత్రాంగం సిద్ధం అవుతున్నారు. ఒక్కో గ్రామంలో జనాభా ప్రాతిపదికన కొన్ని రోజుల సమయాన్ని కేటాయించి శిబిరాలు నిర్వహించనున్నారు. ధర్మరావుపేటలో ఈనెల 18నుంచి ఫిబ్రవరి 6వ తేదీ వరకు, ఖానాపురంలో ఈ నెల 18నుంచి ఫిబ్రవరి 15వరకు, మంగళవారిపేటలో ఫిబ్రవరి 7వ తేదీ నుంచి 14 వరకు, నాజీతండాలో ఫిబ్రవరి 15 నుంచి 16 వరకు, మనుబోతులగడ్డలో ఫిబ్రవరి 16నుంచి 22 వరకు, కొడ్తిమాటుతండాలో ఫిబ్రవరి 17నుంచి 21 వరకు, పేవచెట్టుతండాలో ఫిబ్రవరి 22నుంచి 24 వరకు, బండమీదిమామిడితండాలో ఫిబ్రవరి 23నుంచి 27 వరకు, బోటిమీదితండాలో ఫిబ్రవరి 27నుంచి మార్చి 1 వరకు చేపట్టాలని నిర్ణయించారు.అలాగే రాగంపేటలో ఫిబ్రవరి 28 నుంచి మార్చి 3 వరకు, భద్రుతండాలో మార్చి 2 నుంచి 3 వరకు, కొత్తూరులో మార్చి 6 నుంచి ఏప్రిల్ 4 వరకు, అశోక్‌నగర్‌లో మార్చి 6 నుంచి ఏప్రిల్ 3 వరకు, రంగాపురంలో మార్చి 17నుంచి 23 వరకు, బుధరావుపేటలో మార్చి 24నుంచి ఏప్రిల్ 27 వరకు, అయోధ్యనగర్‌లో ఏప్రిల్ 4నుంచి 6 వరకు, చిలుకమ్మతండాలో ఏప్రిల్ 10నుంచి 11 వరకు, చిలుకమ్మనగర్‌లో ఏప్రిల్ 12 నుంచి 18 వరకు, దబ్బీర్‌పేటలో ఏప్రిల్ 19 నుంచి 24 వరకు, కీర్యతండాలో 25 నుంచి 26 వరకు నిర్వహించనున్నారు.

ఘనంగా స్వయం పరిపాలన



నల్లబెల్లి : మండలంలోని రుద్రగూడెం కాకతీయ బ్రిలియంట్ స్టార్స్ హైస్కూల్‌లో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరిస్తూ తోటి విద్యార్థులకు బోధన చేసి పలువురి ప్రశంసలు అందుకున్నారు. ఉత్తమ బోధన చేసిన విద్యార్థులను అభినందిస్తూ బహుమతులు అందించారు. పాఠశాల కరస్పాండెంట్ మేడవరపు కమలాకర్ రావు, డైరెక్టర్లు పానుగోటి రామారావు, గాదె రాజిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు గాదె రణధీర్ రెడ్డి, అమ్మద్ అంకూస్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల వేతనాలు పెంచాలి



సమావేశంలో మాట్లాడుతున్న మల్లేశం

ఖానాపురం : పెరిగిన నిత్యావసర సరుకుల ధరలకు అనుగుణంగా కార్మికులకు వేతనాలను వెంటనే పెంచాలని ఏఐఎఫ్‌టీయూ న్యూ రాష్ట్ర అధ్యక్షుడు మల్లేశం అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలో హమాలీ కార్మికుల సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వేతనాలకు 50 శాతం పెంచి ఇవ్వాలన్నారు. చాలీచాలని వేతనాలతో కార్మికులు దుర్భర జీవితాలను గడపటం జరుగుతుందన్నారు.రైస్‌మిల్, ఇండస్ట్రీలలో పని చేస్తున్న కార్మికులకు ప్రత్యేక బోర్డును ఏర్పాటు చేయాలని, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, యాభై సంవత్సరాలు నిండిన కార్మికులకు రూ.5వేల పింఛన్ ఇవ్వాలని కోరారు. ఇళ్లు లేని నిరుపేద హమాలీలకు పక్కా ఇండ్లు నిర్మించి ఇస్తూ తాగునీరు వసతులు సైతం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అసంఘటిత కార్మికులకు కనీస వేతన చట్టం అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో రైతుకూలీ సంఘం డివిజన్ కార్యదర్శి ఈరెల్లి రాంచందర్, నాయకులు లింగయ్య, పోశాలు, వుల్లయ్య, సత్తయ్య, మురళీ, కుమారస్వామి, వీరన్న, శ్రీను, ఉప్పలరెడ్డి, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

వైద్యానికి జేడీ ఫౌండేషన్ సాయం



ఆర్థికసాయం అందిస్తున్న కవిత

నల్లబెల్లి : వైద్యుల నిర్లక్ష్యంతో కంటి చూపు కోల్పోయిన పాప కుటుంబాన్ని జేడీ ఫౌండేషన్ ప్రతినిధులు బుధవారం సందర్శించారు. ‘కంటి పాప’ను కాపాడండి.. అనే శీర్షికన ‘సాక్షి’ దినపత్రికలో డిసెంబర్ 8న కథనం ప్రచురితమైన విషయం విదితమే. దీనికి స్పందించి ఇప్పటివరకు సుమారు రూ.80వేల విరాళాలను దాతలు అందించారు. బుధవారం జేడీ ఫౌండేషన్ తెలంగాణ ఇన్‌చార్జ్ కవిత.. నందిగామ గ్రామానికి చేరుకుని పాప తల్లిదండ్రులు బాలరాజు, శ్రీవాణితో మాట్లాడారు. తాత్కాలికంగా వైద్యం కోసం రూ.12వేలు అందించారు. వైద్యులతో చర్చించి మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేస్తామని భరోసా కల్పించారు. దాతలు ముందుకొచ్చి కొమ్ము బాలరాజు, ఫోన్ పే, గూగుల్ పే : 91337 78080 నంబర్‌కు సాయం చేయాలని కోరారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి



మాట్లాడుతున్న ప్రేమ్‌కుమార్

గీసుకొండ : పొదుపు సంఘాల మహిళా సభ్యులు బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి ఆర్థికంగా ఎదగాలి. రుణాలు సకాలంలో చెల్లిస్తే పావలావడ్డీ వర్తిస్తుందని ఎఫ్ఎల్‌సీ కౌన్సిలర్ ఎం. ప్రేమ్‌కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని మచ్చాపూర్ ఏపీ గ్రామీణ వికాస్ బ్యాంకు, నాబార్డు సహకారంతో ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో ఆయన పాల్గొని పలు విషయాలు వివరించారు. సరిగా రుణాలు చెల్లించిన ఎస్‌హెచ్‌జీలకు రూ.10 లక్షల వరకు రుణాలు పొందే అవకాశం ఉందన్నారు. ప్రతీ ఒక్కరు ప్రధాన మంత్రి జీవన జ్యోతి, సురక్ష బీమా, అటల్ పెన్షన్ యోజన పథకాల్లో చేరాలన్నారు. ఏపీఎం సురేశ్‌కుమార్, బ్యాంకు మేనేజర్ బి.స్వాతి, సిబ్బంది రాము, స్రవంతి, సీసీలు కోల శోభ, ఏలియా, పొదుపు సంఘాల మహిళలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



నెక్కొండ: పరామర్శిస్తున్న రంజిత్‌రెడ్డి, నాయకులు

నర్సంపేట : నర్సంపేట పట్టణానికి చెందిన తొగరు సంగమ్మ బుధవారం మృతి చెందారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు బత్తిని రాజేందర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్యగౌడ్, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు ఓర్సు తిరుపతిలు మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కౌన్సిలర్లు ఎలకంటి విజయ్‌కుమార్, ములుకల వినోద సాంబయ్య, ఓర్సు సాంబయ్య, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండ : మండలంలోని గుండ్రపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పరకాల మల్లయ్య తండ్రి కొమురయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా టీపీసీసీ సభ్యుడు సాంబిరెడ్డి రంజిత్‌రెడ్డి బుధవారం మృతుడి చిత్రపటం వద్ద నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల హరీష్‌రెడ్డి, మండల అధ్యక్షుడు బక్కి అశోక్, నాయకులు కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి, కేపీ. సుబ్బారెడ్డి, మెట్టు నర్సింహారెడ్డి, ఈదునూరి సాయికృష్ణ, గుంటుపెల్లి ప్రభాకర్‌రావు, మూసిన శ్రీనివాస్, మహిపాల్‌రెడ్డి, బోడ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

దళితబంధు ఇవ్వాలని అర్ధనగ్న పాదయాత్ర



అర్ధనగ్న పాదయాత్రను ప్రారంభిస్తున్న బాధ్యులు

నర్సంపేట : దళితబంధు మంజూరు చేయాలని కాంగ్రెస్ కార్యకర్త దండెం రతన్‌కుమార్ పట్టణంలోని అంబేడ్కర్ సెంటర్ నుంచి వరంగల్ కలెక్టరేట్ వరకు బుధవారం అర్ధనగ్న ప్రదర్శన చేపట్టారు. అనంతరం పాదయాత్రను పట్టణ శివారులో పోలీసులు అడ్డుకుని రతన్‌కుమార్‌ను అరెస్టు చేసి సొంత పూచికత్తుపై విడుదల చేశారు. ఈ సందర్భంగా రతన్‌కుమార్ మాట్లాడారు. కాగా దళితబంధు మంజూరు చేయాలని చేపట్టిన పాదయాత్రను పోలీసులు అడ్డుకొని రతన్‌కుమార్‌ను అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నామని మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వేముల సాంబయ్యగౌడ్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళితబంధు పథకం అమలు చేయడంలో నర్సంపేటలో నియోజకవర్గ ఎమ్మెల్యే రాజకీయ వివక్ష ప్రదర్శించడం తగదన్నారు. పీసీసీ సభ్యుడు పెండెం రామానంద్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు బత్తిని రాజేందర్, మండల అధ్యక్షుడు లక్ష్మణ్‌నాయక్, జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షుడు ఓర్సు తిరుపతి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, కౌన్సిలర్లు ఎలకంటి విజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి హామీ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న అరూరి రమేష్

వర్ధన్నపేట : మండలంలోని కట్ర్యాలలో గల మల్లికార్జునస్వామి ఆలయానికి సీసీ రోడ్డు నిర్మించేందుకు రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హామీ ఇచ్చారని సర్పంచ్ గుజ్జ సంపత్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సంపత్‌రెడ్డి మాట్లాడుతూ.. గతంలో 1.5 కిమీ మెటల్ రోడ్డు నిర్మాణానికి రూ.40 లక్షలతో పూర్తి చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం జాతర సందర్భంగా భక్తులకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని మంత్రి దృష్టికి తీసుకువెళ్లగా ఆయన స్పందించి హామీ ఇచ్చారన్నారు. బుధవారం మంత్రి దయాకర్‌ను ఎమ్మెల్యే అరూరి రమేష్‌తో కలిసి వెళ్లి జాతర ఉత్సవాలకు ఆహ్వానించి ప్రతిపాదన తీసుకురావడం జరిగిందన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

కట్ర్యాల గ్రామంలోని మల్లికార్జునస్వామి సంక్రాంతి జాతర ఉత్సవాలను పురస్కరించుకుని పోస్టర్‌ను బుధవారం ఎమ్మెల్యే అరూరి రమేష్ ఆధ్వర్యంలో ఆయన నివాసం వద్ద ఆవిష్కరించారు.